మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శనివారం 28 సెప్టెంబరు 2024 పేజీలు 8

## మహిళా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** శుక్రవారం మండలంలో ఉన్న వీరభద్ర స్వామి దేవాలయం ప్రాంగణంలో ప్రభుత్వం మంచి మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం మండలంలో విధులు నిర్వహిస్తున్న అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాహా శీ ల్ ల్దార్ రాజ గణేష్, ఎంపీడీవో కాలాప్ప, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై. విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి యాదవ్ కుమార్, సత్యపాల్ రెడ్డి, రాము నాయక్, సంపత్ కుమార్ ,రవి నాయక్, జగన్ గౌడ్ , గౌస్, పి .శేఖర్, రామస్వామి, నాగరాజ్, నరసింహారెడ్డి, శివారెడ్డి కొండారెడ్డి ,యాదయ్య ,ఆశిరెడ్డి, రవి యాదవ్, నరేష్ గౌడ్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### విద్యా ప్రమాణాలు మెరుగుపడాలంటే..

## కొత్త విధానాలను అమలు చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగా రావు



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడాలంటే ఉపాధ్యాయులు సక్రమంగా శ్రద్ధ వహించి, విద్యార్థులకు వారి ప్రతిభను పెంపొందించేందుకు కొత్త విధానాలను అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగా రావు అన్నారు. శుక్రవారం గద్వాల మండలం వీరాపురం సమీపంలోని ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ జూనియర్ కళాశాలను జిల్లా అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కాలేజీలో విద్యార్థుల అభ్యసన విధానాలను పరిశీలించారు. విద్యార్థులతో సన్నిహితంగా మాట్లాడి వారి బోధన విధానాలు, అవగాహన స్థాయి, ప్రగతి గురించి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రతిభను విశ్లేషిస్తూ విద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు మార్గదర్శక సూచనలు చేశారు. చదువుతో పాటు విద్యార్థుల్లో శారీరక, మానసిక అభివృద్ధి సైతం అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతపై కూడా దృష్టి సారించాలని అన్నారు. భోజనం సమయంలో అందించే ఆహారం వారి ఆరోగ్యానికి ఎంతో కీలకమని, ఆహార నాణ్యతకు ఎలాంటి రాజీ ఉండకూడదని ఆయన అధికారులకు తెలిపారు. ప్రతి రోజు విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం అందించాలని, దానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. విద్యార్థులు బలంగా, ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహారంతో పాటు స్వచ్ఛత కూడా చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. విద్యార్థులు చదివే వాతావరణం పరిశుభ్రంగా ఉండటం ద్వారా వారు ఆహ్లాదకరంగా, ఏకాగ్రతతో చదువుకోవచ్చని అన్నారు. ప్రిన్సిపల్ మరియు పాఠశాల సిబ్బందిని పాఠశాల పరిసరాలను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, అక్కడ ఎలాంటి అపరిశుభ్రత ఉండకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు పర్యాటక రంగానికి పూర్వ వైభవం తెస్తాం

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లాలోని పర్యాటక ప్రదేశాలకు పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అనేక దర్శనీయ స్థలాలు, పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని ,ప్రత్యేకించి నల్లమల అటవీ ప్రాంతం, జూరాల ప్రాజెక్టు ,పిల్లలమర్రి, సోమశిల, కోయిల్ సాగర్ ,సరళ సాగర్, జోగులాంబ శక్తిపీఠం, కురుమూర్తి, మన్యంకొండ వంటి అనేక ప్రసిద్ధ దేవాలయాలు ,సందర్శించే స్థలాలు ఉన్నాయని తెలిపారు .అలాగే సంస్థానాధీశులు కట్టించిన అనే కోటలు జిల్లాలో ఉన్నాయని, ప్రకృతి రమణీయ స్థలాలు ,వ్యూ పాయింట్స్ సైతం అనేక ఉన్నాయని తెలిపారు. మహబూబ్ నగర్ పట్టణం చుట్టూ సుమారు 20 వేలకు ఎకరాలకు పైగా అటవీ ప్రాంతం ఉందని, ఎకోటరిజాన్ని ,ట్రెక్కింగ్ ను అభివృద్ధి చేసేందుకు పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని, వీటిని అభివృద్ధి చేయడం ద్వారా వేలాది మంది పర్యాటకులు జిల్లాకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా హైదరాబాద్కుకు దగ్గరగా ఉండడం, టూరిజానికి మంచి అవకాశాలు ఉన్నాయని ,అయితే గత పాలకులు టూరిజం ప్రాంతాలలో సౌకర్యాలు కల్పించకపోవడం వల్లఇవి పెద్దగా ప్రాచుర్యంలోకి రాలేదని, రాబోయే నాలుగేళ్లలో పర్యాటక ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించి వేల మంది టూరిస్టును ఆకర్షించే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. స్థానిక ప్రజలకు టూరిజంపై అవగాహన పెంపొందించేలా చూడాలని, పర్యాటక ప్రదేశాలలో స్వచ్ఛత, పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించాలని, పర్యాటక ప్రాంతాలు స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉంటేనే ఎక్కువ మంది వస్తారని తెలిపారు .మహబూబ్ నగర్ జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి సర్క్యూట్ ఏర్పాటు చేసి ఇంటిగ్రేటెడ్ ప్రణాళికను రూపొందించే పనిలో ఉన్నట్లు ఆయన వెల్లడించారు రాబోయే రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి టూరిజం కొత్త ప్రాజెక్టు తీసుకువచ్చేందుకు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి సైతం ఉమ్మడి జిల్లా చెందిన మంత్రి అయినందున ఎక్కువ ప్రాజెక్టులు వస్తాయని ఆశా భావాన్ని ఆయన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అధపుకలెక్టర్ ఎస్ మోహన్ రావు మాట్లాడారు. జిల్లా పర్యాటకశాఖ ఇన్చార్జి అధికారి యు.వెంకటేశ్వర్లు సమావేశానికి అధ్యక్షత వహించారు. మహబూబ్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, జిల్లా విద్యాశాఖ తరపున సీఎం ఓ బాలు యాదవ్ పాల్గొన్నారు. టి ఎస్ ఎస్ ఎస్ ఎస్ సాంస్కృతిక కళాకారులు మహబూబ్నగర్ పర్యాటకం పై ప్రదర్శనలు ఇచ్చారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ముఖ్య అతిథులు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. అంతకుముందు శాసనసభ్య అదనపు కలెక్టర్లు కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

### మానవతా దృక్పథంతో

## రైస్ మిల్లర్‌ల సమస్యలు పరిష్కరించండి

- 25% పెనాల్టీని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి..
- క్వింటాల్ వరి ధాన్యానికి 60 కేజీల బియ్యం ఇచ్చేలా నిబంధనలు సవరించండి..
- గత పది సంవత్సరాల నుండి మిల్లర్లకు ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలి..
- సివిల్ సప్లై కమిషనర్ చౌహాన్ ను కలిసి విజ్ఞప్తి చేసినా రాష్ట్ర రైస్ మిల్లర్ సంఘం నేతలు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి వెంటనే పరిష్కరించాలని కోరుతూ గురువారం రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘం ఆధ్వర్యంలో వివిధ జిల్లాల ప్రతినిధుల తో కలిసి రాష్ట్ర సంఘం నాయకులు సివిల్ సప్లై కమిషనర్ చౌహాన్ ను సచివాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా రైస్ మిల్లర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాడి గణపతి రెడ్డి ఉపాధ్యక్షులు ఊటుకూరి వీరేశం. ట్రెజరర్ విశ్వనాథం వెంకటరమణ లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిఫాల్టర్లు అయిన రైస్ మిల్లర్ దగ్గర 25% పెనాల్టీ తో వసూలు చేస్తున్న బియ్యం రికవరీని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.. ప్రభుత్వం రైస్ మిల్లర్లకు ఇచ్చే క్వింటాల్ పరిధాన్యానికి 67 కేజీల బియ్యాన్ని తీసుకుంటుందని ఆ నిబంధనలను 60 కేజీలకు సవరించాలని కోరారు గత పది సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైస్ మిల్లర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే బకాయిలను వెంటనే మంజూరు చేసి తమను ఆదుకోవాలని వారు కమిషనర్ చౌహాన్ కు విజ్ఞప్తి చేశారు.. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే ఎఫ్ ఆర్ కె చార్జీలు మంజూరు చేయాలని వారు కోరారు. 2019- 20 .2022 -డిఫాల్ట్ ర్ లు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సీఎంఆర్ బియ్యం గడువును మరో రెండు నెలలపాటు పొడిగించాలని వారు కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల యూనియన్ నాయకులు పాల్గొన్నారు

## నారాయణపేట పర్యాటక పరంగా అభివృద్ధి చెందాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఉమ్మడి మహ బూబ్నగర్ జిల్లాలోనే చిట్ట చివరన ఉన్న నారాయణపేట పర్యాటకపరంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకాంక్షించారు. శుక్రవారం స్థానిక చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్లో జిల్లా టూరిజం అధికారి రషీద్ అధ్యక్షతన ప్రపంచ పర్యాటక దినోత్సమును పురస్కరించు కుని యువ టూరిజం క్లబ్ అద్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నయక్ హాజరై మాట్లాడుతూ పర్యటక రంగ ప్రాధాన్యత దీని ద్వారా జరిగే ఆర్థిక అభి వృద్ధిపై విద్యార్థులకు అనగహన కల్పించాలని ఆమె కోరారు. విద్యార్థులు తను తమ ప్రాంతాలతో చారిత్రక ప్రదేశాలను గుర్తించి వాటి వాటి విస్తరణకు కావల్సినటువంటి సూచనాలను అందించుటకు కృషి చేయాలని సూచించారు. చారిత్రక ప్రదేశాల ద్వారా భవిష్యతు తరాలకు ఆ ప్రాంతం యొక్క గోప్పతనం మరియు వాటి అభివృద్ధికి ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మెర్సీ వసంత, క్లబ్ కో- ఆర్డినేటరు డా ఏండి. షఫిక్ అహ్మద్. చరిత్ర అధ్యాపకులు జి. శ్రీనివాస్, సినియర్ అధ్యాపకులు, జి. రంగారెడ్డి, ఇ. నారాయణగౌడ్, యండి, జానీ, ఎ.బాస్కరెడ్డి , పీఓ లు కృష్ణారెడ్డి, నిర్మల, జి.సంగీత, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి

### - కార్యకర్తల సమావేశంలోఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**వంగూరు మేజర్ న్యూస్.** కాంగ్రెస్‌పార్టీబలోపేతానికి కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని కోరారు.మండలంలోని అన్ని గ్రామాలకు బీటీ రోడ్లు వేయడం జరుగుతుందని దాంతో రవాణా వ్యవస్థ మెరుగు పడుతుందని అన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతుల పొలాలకు సాగునీరు అందే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. వచ్చే దసరా లోపు రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాలో వేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. సీఎం సొంత మండలం అయినందున రాష్ట్రంలో ఒక రోల్ మోడల్ మండల ముగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కెవియన్ రెడ్డి అల్వాల్ రెడ్డి పాండురంగ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి కడారి మల్లయ్య యాదగిరి రావు రమేష్ గౌడ్ క్యామ మల్లయ్య రాజశేఖర్ రెడ్డి శంకర్ పరశురాములు మధుకర్ రెడ్డి హరీష్ రెడ్డి సతీష్ రెడ్డి నారాయణరెడ్డి షేర్ ఖాన్ పాల్గొన్నారు.

## రేషన్ కార్డు లేని రైతులు కుటుంబ సభ్యుల నిర్ధారణ చేసుకోవాలి : ఏవో గణేష్ రెడ్డి



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో రైతు వేదిక నందు శుక్రవారం రోజు రేషన్ కార్డు లేని రైతులు వారి కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు ధ్రువీకరణ పత్రం వ్యవసాయ మండల అధికారికి అందజేయడం జరిగింది. ఏవో గణేష్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డు లేని రైతులు ప్రభుత్వం సూచన మేరకు, రైతులు ఇచ్చిన దరఖాస్తులు పై అధికారులకు పంపిస్తామని తెలిపారు. ప్రతి గ్రామంలో ఎవరెవరు ఇవ్వాలో అందరికి లిస్టు ప్రకారం సమాచారం ఇచ్చామని, లిస్టులో పేర్లు ఉన్న రైతులు అందరి ఆధార్ కార్డులు, బ్యాంకు అకౌంట్ , భూమిపసుబుక్, పై తెలిపిన అన్ని జిరాక్స్ పేపర్స్ ఇవ్వాలని తెలిపారు, ఇంకా ఎవరైనా ఇవ్వని రైతులు ఉంటే సోమవారం లోపు జిరాక్స్ పేపర్లు ఇవ్వాలని ఏవో గణేష్ రెడ్డి తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏఈఓ శ్వేత పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న సాగు చేసే రైతులు సూచనలు పాటిస్తే లాభం



**మరికల్ మేజర్ న్యూస్:** యాసంగి పంటలో మొక్కజొన్న పంట సాగు చేస్తే రైతులకు లాభసాటిగా ఉంటుందని పి జె టి ఎస్ ఏ యు ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ నరేష్ కుమార్ ,డాక్టర్ సునీల్ కుమారులు తెలిపారు. శుక్రవారం మరికల్ మండల కేంద్రంలో ని వ్యవసాయ రైతు వేదికలో మొక్కజొన్న పంట సాగు పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులు ముందుకు వచ్చి యాసంగి పంటలో మొక్కజొన్న పంటను తమ భూముల్లో సాగు చేయాలని సూచన సలహాలను ఇచ్చారు. సమావేశంలో మండల వ్యవసాయ శాఖ అధికారి దినకర్, విస్తీర్ణ అధికారి పరశు రాం వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ తిరుమల పర్యటన రద్దు సనాతన వాదుల విజయం : రఘువీర్ యాదవ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి దేవస్థానం లో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యాటక రద్దు హిందువుల ఐక్యతకు సనాతన వాదుల విజయమని శుక్రవారం మాజీ కేంద్ర ప్రభుత్వ న్యాయ సహా దారుణం రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. భగవంతుడు ముందు ఎవరు అతిథులు కాదని ఇకముందు భారతదేశంలో ప్రతి హిందూ దేవాలయంలో అడుగు పెట్టాలంటే అక్కడ ఉన్న హిందూ దేవాలయాల నియమ నిబంధనలకు కట్టుబడి దైవదర్శనాలు చేసుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రిగా చేయాల్సిన ఆలయ మర్యాదలు పాటించని జగన్మోహన్ రెడ్డి ఈరోజు ప్రాయశ్చిత్తంగా నిబంధనలకు విరుద్ధంగా ప్రవేశం చాలనుకోవడము మరోసారి హిందూ సెంటిమెంటును వ్యతిరేకించడమే అవుతుందని కాబట్టి ఇప్పటికైనా లడ్డూల కల్తీకి క్షమాపణలు చెప్పి ప్రవేశానికి వెళ్లాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

## గ్రామ దేవతల ఆశీస్సులు ఉంటేనే.. ప్రజలు సుభిక్షంగా ఉంటారు

### - ఎమ్మెల్యే మాతృమూర్తి జనంపల్లి శశికళారెడ్డి





**రాజాపూర్, మేజర్ న్యూస్ :** గ్రామ దేవతల ఆశీస్సులు ఉంటేనే గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉంటారని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాతృమూర్తి జనంపల్లి శశికళా రెడ్డి అన్నారు. శుక్రవారం రాజాపూర్ మండలంలోని గుండ్ల పొట్లపల్లి గ్రామంలో గల భూ లక్ష్మమ్మ ఆలయంలో తాగునీటి ట్యాంకు ఏర్పాటు కోసం భూమి పూజ చేశారు. ఆలయానికి వచ్చే భక్తుల కోసం తాగునీటి వసతిని కల్పించేందుకు ముందుకు వచ్చిన నాగారం రాజేశ్వర్ రెడ్డి, నాగారం రాజశేఖర్ రెడ్డిలను ఆమె అభినందించారు. ఆలయ ఆవరణలో బోరు వేయడంతో పాటు ట్యాంకును ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం పట్ల వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూర్వకాలం నుంచి ప్రతి గ్రామంలో గ్రామ దేవతలకు ఒక ప్రత్యేక స్థానం ఉందన్నా రు. గ్రామ దేవతల విగ్రహాలను ప్రతిష్ఠించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. గ్రామానికి ఎలాంటి అరిష్టం జరుగకుండా, ప్రజలు ఆరోగ్యంగా, సు:ఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని గ్రామ దేవతకు మొక్కులు చెల్లించుకోవడంతో అంతా మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకట నాయక్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ నాయక్, శంకరయ్య, మాసయ్య పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు ఉన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన ఎంఈఓ



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కున్సి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఏకరూప దుస్తులను మండల విద్యాధికారి నిజాముద్దీన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు విద్యార్థులు ఉపయోగించుకొని ప్రతిరోజు పాఠశాలకు హాజరై చదువుకోవాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారం, నాణ్యమైన విద్య తో పాటు మెరుగైన వసతులు కల్పించడం జరిగిందన్ని తెలిపారు. ఆనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు నూతనంగా మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎంఈఓ నిజాముద్దీన్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.శివరాజ్, జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంతోషి, అయినాపూర్ ఎల్ ఎఫ్ఎల్ హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం తహనీయత్ జహన్, అకాడమిక్ ఇన్ స్ట్రక్చర్స్ శరణబసవ, ప్రియాంక, సుప్రజ,భాగ్య, పంచాయతీ కార్యదర్శి స్వామినాథ్, గ్రామ పెద్దలు సోమశేఖర్ గౌడ్, నల్లె నర్సప్ప,క్షీరలింగప్ప, హనుమంతు ,శరణప్ప, విఠల్, మల్లికార్జున్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల సిబ్బందిపై భౌతిక దాడి అమానుష ఘటన



**ఐజ మేజర్ న్యూస్ :** గద్వాల జిల్లా కేంద్రంలోని అక్షర పాఠశాల యాజమాన్యం, టీచర్లు, బస్ డ్రైవర్ల పై బౌతికదాడి జరగడం సహేతుకం కాదని అయిజ మండల ప్రైవేట్ స్కూల్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి అన్నారు. జరిగిన సంఘటనపై నిజ నిర్ధారణ చేసుకోకుండా, వాస్తవాలు తెలుసుకోకుండా దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు యాజమాన్యం పై కంప్లైంట్ చేసి చట్ట పరంగా ముందుకెళితే బాగుండేదని తెలిపారు. భవిష్యత్తు లో ఇటువంటి దాడులు జరుగకుండా ఉండాలని తెలుపుతూ ఎమ్మార్వో జ్యోతి, ఎమ్ఈఓ రాములు, ఎస్సై అందుబాటులో లేకుంటే పోలీస్ స్టేషన్ లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో జ్యోతి మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్ లకు సంభందించి అన్ని విషయాలు తెలియజేయాలని స్కూల్ యాజమాన్యం లకు తెలియజేసారు. ఎమ్ఈఓ రాములు మాట్లాడుతూ విద్యలో మండలంను మంచి స్థానంలో నిలపాలని, పిల్లలు చదువుతో పాటు అల్లరి, ఆటపాటలలో ముందుంటేనే ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం వారు శు క్రవారం జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలకు సెలవు ఇస్తూ నిరసన తెలుపుతున్నామని అన్నారు.

## ఉపాధ్యాయులు సమర్ధవంతమైన విద్యా పద్ధతులను పాటించాలి : జిల్లా అదనపు కలెక్టర్నర్సింగా రావు



**ఎర్రవల్లి మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా విద్యార్థుల చదువును మెరుగుపర్చేందుకు ఉపాధ్యాయులు సమర్ధవంతమైన విద్యా పద్ధతులను పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగా రావు అన్నారు. శుక్రవారం ఎర్రవల్లి మండలం లోని కేజీబీవీ-ఇటిక్యాల పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగా రావు సందర్శించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి, మరింత మెరుగైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు అందించే భోజనం పౌష్టికాహారంతో ఉండాలని, వారి ఆరోగ్యాన్ని కాపాడేలా నాణ్యత గల ఆహారం అందించాలనిసూచించారు. పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని స్పెషల్ ఆఫీసర్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## జిల్లాలో అదనంగా ఇద్దరు సిఐలను కేటాయించండి - బీజేపీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో అదనంగా ఇద్దరు సిఐలను కేటాయించాలని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుకు బీజేపీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. జోగులాంబ గద్వాల జిల్లాలో పట్టణాలలో పెరుగుతున్న జనాభాకి అనుగుణంగా “అయిజ పట్టణానికి అర్బన్ పోలీస్ స్టేషన్ , అయిజ పట్టణ కేంద్రంగా సర్కిల్ కార్యాలయము ఏర్పాటు చేయాలని అలాగే గద్వాల పట్టణంలో ఎస్ హెచ్ ఓ అధికారాలను ఎస్సై స్థాయి నుండి సిఐ స్థాయికి పెంచాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈ విషయమై జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్కబోటీ , గద్వాల ఎమ్మెల్యేగా పోటీ చేసిన అభ్యర్థి బలిగెర శివారెడ్డి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు కృష్ణ వేణి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు దేవదాస్, కౌన్సిలర్ రజక జయశ్రీ , రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు అనిల్ కుమార్, రాష్ట్రం బీజేవైఎం కార్యవర్గ సభ్యులు ఢిల్లీవాలా క్రిష్ణ, జిల్లా మీడియా ఇన్చార్జి తెలుగు కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన మచ్చు మారి అంజలి(40) అదృశ్యమైందని ఎస్సై హరిప్రసాద్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి ఈ ఏడాది జనవరి 5వ తేదీన మచ్చు మారి అంజలి మచ్చుమారి నాగ శేషు తో గొడవపడి అదే రోజు రాత్రి ఇంట్లో నుండి ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయిందని అప్పటినుండి చుట్టుపక్కల గ్రామాలు బంధువుల ఇళ్లలో హైదరాబాదులో వెతికిన ఆచూకీ తెలియలేదని శుక్రవారం రోజు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఉపాధ్యాయులను కంటికి రెప్పలా కాపాడుకుంటా : మండల విద్యాధికారి అనిల్ గౌడ్



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల నూతన విద్యాధికారిగా అనిల్ గౌడ్ స్థానిక ఎంపీడీవోకి రిపోర్ట్ చేసి శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెద్ద సంఘమైన పిఆర్‌టియుటియస్ మక్తల్ మండల శాఖ పక్షాన మండల అధ్యక్షులు జి ఎల్లప్ప జిల్లా అధ్యక్షులు యాదగిరి జనార్దన్ రెడ్డి మండల మాజీ అధ్యక్షుడు మాలి పటేల్ శ్రీనివాస్ రెడ్డి, మండల కార్యవర్గం, ప్రాథమిక సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి అనిల్ గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను కంటికి రెప్పల కాపాడుకుంటానని, మీఅందరి సహకారంతో మండలంలో విద్యా ప్రమాణాలు మెరుగుపరటానికి కలిసి పని చేద్దామని, ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని, ప్రతి ఉపాధ్యాయుడు ఈ విషయంలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు గోపాల్ రెడ్డి, కె.శ్రీనివాసులు, ఆర్.కె.అశోక్, డి.వెంకటేష్, రామ్ కిరణ్, వివేకానంద గౌడ్,బాలరాజు, విదుర్ కుమార్, మారుతి, రుక్మన్, మహిళా సంఘ బాధ్యులు.తిరుమల,శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడ మండల తహసిల్దార్ చేతుల మీదుగా సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు కరపత్రాలు విడుదల



**ధన్వాడ మేజర్‌న్యూస్:** ధన్వాడ మండల కేంద్రంలోని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, నారాయణపేట అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 30 రోజున సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తరఫున నిర్వహించబోయే సమాచార హక్కు చట్టం-2005 అవగాహన సదస్సు సంబంధించిన కరపత్రాలను ధన్వాడ మండల ఎమ్మార్వో సింధుజ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నాయకులు సందకృష్ణ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి ఫుట్బాల్లో పోటీలలో కొండాపూర్ గురుకులం విద్యార్థుల ప్రతిభ



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ఎస్ ర్ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ పాఠశాలలో గద్వాల్ జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన 68.వ జోగులాంబ జోన్ స్థాయి 17 సంవత్సరాల లోపు బాలుర అంతర్ జిల్లా ఫుట్బాల్ టోర్నమెంట్లో నారాయణపేట జిల్లా బాలుర జట్టు తరపున పాల్గొని మంచి ప్రతిభ కనబరిచిన స్థానిక కొండాపూర్ గిరిజన గురుకుల ఫుట్బాల్ క్రీడాకారులకు మొదటి బహుమతి గెలుపొందారని ఫిజికల్ డైరెక్టర్ కోచ్ డా.రామ్మోహన్ గౌడ్ తెలిపారు ఈ విజయం పట్ల ప్రిన్సిపల్ రాజారాం జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి నరసింహులు వాయిస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ సాంబయ్య నాయక్ సుగుణాకర్ ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందనలు వ్యక్తం చేశారు.

## స్వచ్ఛతను జీవన విధానంగా మార్చుకోవాలి : ఎంపీడీవో ఆంజనేయులు



**లింగాల మేజర్ న్యూస్:** పరిసరాల పరిశుభ్రత కాపాడుకోవడమే కాకుండా స్వచ్ఛతను జీవన విధానంగా మార్చుకోవాలని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన లింగాల లోని బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను పరిశీలించి పరిసరాలను శుభ్రం చేయడం బ్లీచింగ్ వేయించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. మౌలిక వసతుల అవసరాన్ని గుర్తించారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు గ్రామస్తు లతో కలిసి మండల కేంద్రంలోని ప్రధాన రహదారులు చెత్తను ఊడిచి శ్రమదానం చేశారు. శ్రీ కోదండరామ స్వామి దేవాలయ ప్రాంగణంలో స్ట్రీట్ లైట్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు. మన ఇంటి పరిసరాల్లో నీరునిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వీరస్వామి, మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, మండల కాంగ్రెస్ వర్కింగ్ అధ్యక్షులు లక్ష్మణ్ నాయకులు రాజు, తరుణ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిరోధానికి కలిసికట్టుగా కృషి : జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** దేశభవిష్యత్తు యువతరంపైనే ఉందని వారు సక్రమ మార్గంలో పయనించి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని దీనికి ఎలాంటి దురలవాట్లకు లోనుకాకుండా ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. శుక్రవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, కలిసి జిల్లా కలెక్టర్ అధికారులు తో కూలంకషంగా చర్చించారు. వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమావేశంలో కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ ఒక్కసారి యువత మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన తర్వాత జీవన శైలి మారిపోయి, వారు నిర్వర్తించాల్సిన బాధ్యతలను మర్చిపోతా రని వివరించారు. ప్రస్తుతం సమాజాన్ని అల్కహాల్, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు పట్టి పీడిస్తున్నాయని వాటికి దూరంగా ఉండేలా యువత, పెద్దలు కృషి చేయాలన్నారు. మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల నిజమైన ఆనందాన్ని కోల్పోవడం, వాటిని సంపాదించడం కోసం సమయాన్ని వినియోగించడం, కోపంగా, దురుసుగా ప్రవర్తించడం, వాటి ప్రభావంలో ప్రమాదాలకు గురి కావడం లాంటివి కూడా జరుగుతూ ఉంటుంది అన్నారు. విద్యార్థులు, యువత ఉన్నత లక్ష్యంతో వెళ్తున్న క్రమంలో ఏమాత్రం పెడదారిన వెళ్ళినా వారి జీవితాలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని దీనిని తల్లిదండ్రులు గుర్తించాల్సిందిగా కోరారు. మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉన్నప్పుడే నవసమాజం నిర్మాణమవుతుందని అందుకు కృషి చేయాలని కోరారు. అలాగే జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వాడకం నియంత్రణకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని జిల్లా అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో వెంటనే యాంటీడ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఎస్పీకి సూచించారు. మత్తు పదార్థాల మీద ప్రజలకు అవగాహన కార్యక్రమాలు విస్తృతముగా చేపట్టాలని అధికారులకు సూచించినారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ జిల్లా పోలీస్ యంత్రాంగం మాదకద్రవ్యాల నియంత్రణపై పటిష్ట చర్యలు తీసుకున్నామని తెలిపారు. కొల్లాపూర్ లో పెద్ద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో గంజాయి రవాణాను గుర్తించి అధికారులు అందరూ కలిసికట్టుగా ముందుకు వెళ్తే పూర్తిస్థాయిలో గంజాయిని నియంత్రించవచ్చని తెలిపారు. జిల్లాలో డ్రగ్స్ వినియోగంలో లేవని, పోలీస్ శాఖ గంజాయి నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పి శ్రీనివాసులు, జిల్లా ఎక్సైజ్ అధికారిని గాయత్రి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి రవి నాయక్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ అనురాధ



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని శ్రీ భ్రమరాంబ దేవాలయంలో శుక్రవారం అరుంధతి మహిళా సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించిన గర్భిణీ స్త్రీలకు శ్రీమంత వేడుకల కార్యక్రమంలో పాల్గొని పేదలకు వరం పోషణ్ అభియాన్ మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అచ్చంపేట వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణ్ అభియాన్ పౌష్టికాహార ప్రాధాన్యత తెలిపేందుకే పోషణ అభియాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి సిబిఎం ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ అనురాధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అనురాధ మాట్లాడుతూ పౌష్టికార లోపంతో గర్భిణీలు చిన్నారులు అనారోగ్య పాలవుతున్నారు. ఈ సమస్యను తొలగించేందుకు సి డి ఎస్ ప్రాజెక్టు ద్వారా ప్రభుత్వం పోషణ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఐ సి డి ఎస్ పథకం అంగన్వాడి ద్వారా చేపట్టిన పోషణ్ అభియాన్ కార్యక్రమం ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు కృషి చేస్తుందని. గర్భిణీలు చిన్నారులు తీసుకునే ఆహారంలో పౌష్టికార ప్రాధాన్యతను గుర్తించి ప్రజలకు అవగాహన కల్పించడంలో అంగన్వాడీ కార్యకర్తలు వైద్య ఆరోగ్యశాఖతో పాటు గ్రామంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను సమన్వయం చేసుకుంటూ పనిచేస్తున్నారని ఐసిడిఎస్ అచ్చంపేట ఆధ్వర్యంలో పోషణ అభియాన్ కార్యక్రమం సెప్టెంబర్ మాసంలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు డాక్టర్ అనురాధ పసుపు, కుంకుమ చీరలు అందిస్తూ శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు.

## నీటిని పొదుపుగా వాడుకుంటేనే శ్రేయస్కరం-

### - ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బలరాం నాయక్



**లింగాల, మేజర్ న్యూస్:** జలమే జీవనాధారమని నీరు లేనిదే సమస్త జీవకోటికి మనుగడ లేదని అందుకోసమే మీరు వృధా పోకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ నీటిని పొదుపుగా వాడుకుంటేనే శ్రేయోస్కారమని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బలరాం నాయక్ సూచించారు. మిషన్ భగీరథ ద్వారా గ్రామ మంచినీటి నాయకులకు వృత్తి సామర్థ్యం పెంపుకు ఇస్తున్న నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ ఓ వాటర్ కన్నా మిషన్ భగీరథ నీరు మిన్న అని గ్రామాల్లో అవగాహన కల్పించా లన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి శుద్ధి చేసిన నీటిని అందజేస్తున్న ప్రజలలో కొన్ని అపోహలు ఉన్నాయని వాటిని తొలగించడానికి గ్రామ నీటి సహాయకులు కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. నది ద్వారా వచ్చే నీరు దానిని ఎన్ని దశలలో శుద్ధి చేస్తారనే విషయాన్ని వివరిస్తూ పూర్తిస్థాయిలో పరీక్షించిన తర్వాతనే పంపిణీ చేస్తారని పైపుల ద్వారా ట్యాంకులలో నీరు కలుషితం కాదని అన్నారు. ట్యాంకులలో నీటిని క్లోరినేషన్ చేస్తారని గుర్తు చేశారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే నీటిలో అన్ని రకాల లవణాలు ఉంటాయని ఈ నీటిని త్రాగడం వల్ల మనిషి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఇంటికి సురక్షితమైన, స్వచ్ఛమైన త్రాగునీరు ప్రభుత్వం అందిస్తుంటే వాటిని అవసరానికి మించి వాడుతూ నీటిని వృధా చేస్తున్నారని వాపోయారు. ప్రజలు నీరు వృధా చేయకుండా సక్రమంగా వినియోగించుకునే విధంగా చూడడం, నీటి దుర్వినియోగాన్ని అరికట్టాలన్నారు. శుద్ధి చేసిన జలాన్ని అందరికీ అందేలా చూస్తూ నీటి సంరక్షణ కోసం కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. శిక్షణ పొందిన గ్రామ నీటి సహాయకులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగాల గ్రామ కార్యదర్శి వీరస్వామి, పైప్ లైన్ నిర్వహణ మాస్టర్ ట్రైనర్ ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిద్దాం

### - ప్రతి వార్డులో త్రాగునీటి బోరును వేయిద్దాం - కాలేజ్ ముందు వేసిన బంకులను తొలగించిన మున్సిపల్ సిబ్బంది



**అలంపూర్ మేజర్ న్యూస్:** అలంపూర్ మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్దామని మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి కమిషనర్ సరస్వతి అన్నారు. శుక్రవారం రోజు ఆలంపూర్ మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతనలో ఏర్పాటుచేసిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వారు మాట్లాడుతూ, అలంపూర్ మున్సిపాలిటీలో ప్రతి వార్డులో మంచినీటి తాగుబోను వేయించాలని అలాగే ఆయా కాలనీలలో గుంతల మయంగా ఉన్నా రోడ్ల పై చిన్న కంకర చిప్స్ వేయించాలని రైతు సంఘం సంగమేశ్వర ఆలయం దగ్గర ప్రత్యేక నిధులతో పైపు లైన్లు వేసేందుకు తీర్మానం చేయడం జరిగింది అని తెలిపారు. మున్సిపాలిటీలోని ఉన్న ప్రత్యేక నిధులతో ఆలంపూర్ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్లి మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిద్దామని కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు తీర్మానించడం జరిగిందని వైస్ చైర్మన్ తెలిపారు. అలాగే ప్రభుత్వ కాలేజీ ముందు వేసిన అక్రమ బంకులను శుక్రవారం రోజు మున్సిపల్ సిబ్బంది తొలగించడం జరిగిందని అధికారులు తెలిపారు. మున్సిపాలిటీ అనుమతులు లేకుండా కాలేజీ ముందు గత కొన్ని రోజుల క్రితం అక్రమంగా బంకలను వేయడం జరిగిందని అట్టి బంకులను ప్రజలకు ఇబ్బందులు కలవకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అక్రమంగా చేసిన బంకులను తొలగిస్తున్నామని కమిషనర్ తెలిపారు. ఎవరైనా మున్సిపాలిటీ అనుమతులు లేకుండా అక్రమంగా బంకులు వేసిన పట్టి బంకులను పై అధికారుల ఆదేశానుసారం తీసివేస్తామని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మార్చాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ వీరభద్ర కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా 250 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు, అనంతరం విద్యార్థులు ఉద్దేశించి డాక్టర్ వీర భద్ర మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానమని, నేత్రాలను జాగ్రత్తగా పరిరక్షించుకోవాలన్నారు. తల్లిదండ్రులకు అవగాహన లేక ఎంతో మంది చిన్నారులు కంటి చూపును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, కళ్ళు ఆరోగ్యంగా ఉండాలంటే తాజా ఆకు కూరలు, విటమిన్ ఎ, పాలు ఆహారంలో ఎక్కువగా తీసుకోలన్నారు. ఫోన్లు, ల్యాప్ టాప్స్, కంప్యూటర్లు అధికంగా వినియోగించ వద్దని సూచించారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిరంజీవి వెంకటరమణ, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు యాదయ్య గౌడ్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

### లయన్స్ క్లబ్ మక్తల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సత్కారం



**మక్తల్ మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో శుక్రవారం ఉత్తమ ఉపాధ్యాయులను సత్క రించామని అధ్యక్షులు డివి చారి తెలిపారు. ప్రోగ్రాం చైర్మన్ ఆడం శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను శాలువా పూలమాలలతో సత్కరించి జ్ఞాపిక అందజేశామని అన్నారు. తాజాగా యంఈఓ బాధ్యతలు చేపట్టిన అనిల్ గౌడ్ తో పాటు జిహెచ్ యం లు జాకీర్ హుస్సేన్, నగరేశ్వరయ్య, ఇతర ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, రత్న, స్పందనలను సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు డివి చారి మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది గురువులు మాత్రమేనని తెలిపారు. సమాజ భవిష్యత్తు గురువుల చేతుల్లో మాత్రమే ఉందన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ శ్రవణ్ కుమార్ రెడ్డి, కోశాధికారి అంజన్ ప్రసాద్, సీనియర్ సభ్యులు రాజుల ఆశిరెడ్డి, రవికుమార్, రమేష్ రావు, అంబాదాస్, గవినోళ్ల జైపాల్ రెడ్డి, సూగురు జైపాల్ రెడ్డి, మఠం వాదిరాజ్ , ఇతర ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్ సార్ మా సమస్యను పరిష్కరించండి.



**అచ్చంపేట, మేజర్ న్యూస్ :** అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో సాయిరాం థియేటర్ ముందు శేఖరయ్య రైస్ మిల్లు వెనుకవైపు నెల రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి పైనుంచి వచ్చిన నీళ్లు ఇళ్ల మధ్యలో మరియు రోడ్డుపై ఆగి దోమలు మరియు దుర్వాసన వెదజల్లుతున్నాయని కాలనీవాసులు గురువారం ఒక ప్రకటన ద్వారా కలెక్టర్కు విన్నవించుకుంటున్నారు. నిల్వ ఉన్న నీటి ద్వారా దుర్వాసన దోమలు వెదజల్లుతున్నాయి. మరియు దాని ద్వారా చుట్టుపక్కల ఉన్న ఇండ్ల వాసులకు వైరల్ జ్వరాలు మరియు డెంగ్యూ జ్వరాలతో బాధపడుతున్నారు. ఈ సమస్యను కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ కు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకునే నాధుడే లేడని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి మా సమస్యను పట్టించుకునే విధంగా నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ ఈ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు విన్నవిస్తున్నారు.

### సిసి రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని 14వ వార్డు, సాయి మందిర్ వెనకాల జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ సత్యం పరిశీలించారు. సిసి రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్ కు సూచించారు, కల్వకుర్తి పట్టణంలోని ప్రతి వార్డు అభివృద్దే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు చైర్మన్ సత్యం తెలిపారు, ఆయన వెంట కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## రెండు లక్షల రూపాయలు రుణమాఫీ, రైతు భరోసాకై అమలు కై

**- రేవల్లి యంఆర్ఓ ఆఫీసు, బ్యాక్ ముందు బిఆర్ఎస్ ధర్నా**



**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండల కేంద్రం లో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజలు ఎదురుకుంటున్నా సమస్యలపై గ్రామల వారిగా చర్చించి తదనంతరం ర్యాలీగా వెళ్లి యూనియన్ బ్యాంక్ ముందు, తరువాత మండల తహసీల్దార్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించి తహసీల్దార్ కు విన్నతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రఘురామరావు, మాజీ యంపిపీ సేనాపతి, మాజీ జెడ్పీటీసీ భీమయ్య, మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చి 10 నెలలు గడిచినా ప్రజల సమస్యల్ని పట్టించుకోవడంలో పూర్తిగా విఫలం అయినారు అని విమర్శిస్తున్నారు. రైతులకు ఆగస్టు 15 తేదీన ఇస్తామన్న రెండు లక్షల రూపాయలు రుణమాఫీ రైతులకు రాక చెప్పులు అరిగేలా అధికారుల చుట్టూ తిరుగుతూ న్నారు అని విమర్శిస్తున్నారు. వానాకాలం ముగిసిన రైతులకు ఎకరాకు ఇస్తామన్న రైతు భరోసా 15000 రూపాయలు ఇప్పటికి రాకపోవడంతో మళ్ళీ సావుకారు దగ్గర అప్పుల కోసం తిరుగుతున్నారు అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా పనులు మంజూరు చేయకుండా గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన పనులకు ఆటంకాలు చేస్తూ గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ధ్వంసం చేయడం సరిఅయింది కాదు అని మండిపడ్డారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు చిల్లర చేష్టలు వదిలి ప్రజల సమస్యల్ని పట్టించుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా సినియర్ నాయకులు దొడ్ల రాములు, మండల మాజీ సర్పంచ్లు సంఘం అధ్యక్షుడు శివరాం రెడ్డి, మాజీ సర్పంచ్లు సంఘం కార్యదర్శి రమేష్ యాదవ్, గోల్లపల్లి మాజీ సర్పంచ్ సునీల్ కుమార్, కోంకలపల్లి మాజీ సర్పంచ్ జగదీష్, గౌరుదేవి పల్లి మాజీ సర్పంచ్ తిరుపతి, మాజీ యంపిటీసిలు కురుమూర్తి రెడ్డి, శ్రీశైలం మండల కో ఆప్షన్ సభ్యులు ఖాజా మండల నాయకులు సురేందర్ రెడ్డి, మహమూద్, సురేష్, శంకర్ రెడ్డి, స్వామి, రవి చారి, కోత్తకావు సుదకార్ రెడ్డి, అబ్బాస్, నీరంజన్, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## పార్టైమ్ ఉద్యోగులపై కక్ష సాధింపు చర్య

**- 5 నెలల నుండి చెల్లించని జీతాలు - రోడ్డున పడిన పార్ట్ టైం ఉద్యోగుల కుటుంబాలు - గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిణి**

**మదనాపురం మేజర్న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలోని ఎస్సీ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వంలో సోషల్ వెల్ఫేర్ ఉపాధ్యాయులతో వెట్టి చాకిరీ చేయించుకుంటూ జీతాలు ఇవ్వకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న %ాజ% గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి అతి తక్కువ వేతనాలనిస్తూ,జీ.వో. నెంబర్ 60 ప్రకారం ప్రతి ఏటా 30% జీతం పెంచాలని సమాన పనికి సమాన వేతనం ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదు. కొన్ని సంవత్సరాలుగా చాలిచాలని జీతాలతో కాలం వెళ్ళాదిస్తున్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం సంవత్సరానికి 30% జీతం పెరగాలని ప్రభుత్వం నిర్ణయించింది. సొసైటీలలో పనిచేస్తున్న వాళ్ళకి అది మాత్రం చాలా దూరంగా ఉండి మిగతా సొసైటీ లతో పోల్చుకుంటే చాలా దారుణంగా పనులు చేయించుకుంటున్నారు(దీన్ని కచ్చితంగా వెట్టి చాకిరే అంటారు) ఇలాంటి పెద్ద వ్యక్తుల వలన సమాజానికి గాని సొసైటీ కి గాని ఏం ఉపయోగం లేదు, పార్ట్ టైం, హానరోరిమ్,%ూా%, వాళ్ళకి జీతాలు ఇవ్వడానికి సొసైటీ దగ్గర బడ్జెట్ లేదుఅని అంటుంది సిగ్గుచేటు మిగతా రెగ్యులర్, ఔట్ సోర్సింగ్ వాళ్ళకి అన్ని జీతాలు క్లియర్ చేసి మాకు మాత్రం బడ్జెట్ లేదు అని చాలా సింపుల్గా చెప్తున్నారు. సెక్రెటరీ మేడమ్ ఒక్కసారి ఆలోచించండి రెంట్కి, కరెంటుకి, పాలకి, కూరగాయలకి, కిరాణా సామానుకి, %జువీ×ం% ,పిల్లల ఖర్చులకి, పెట్రోల్, పర్సనల్ ఎక్సపెన్సెస్, ఎవి కొనలేక తీసుకున్న అప్పులు కట్టలేక, ఏం చేయాలో అర్థం గాక అప్పు తీసుకున్నోడితో తిట్లు తింటూ 3 నెలలుగా పని చేస్తు ప్రతిఫలం పొందని అతి చిన్న సామాన్య ఉపాధ్యాయుల జీవితాలతో ఆడుకోకండి దయచేసి ప్రభుత్వంతోటి చర్చించి మాకు జీతాలు చెల్లించవలసిందిగా కోరుచున్నాము. లేదంటే పార్ట్ టైం ఉద్యోగులు అందరం కుటుంబ సభ్యులతో కలిసి రోడ్డుపైకి వచ్చి ధర్నా చేయవలసి వస్తుంది అని నిరుద్యోగులు వాపోయారు.

## ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా జరుగుతున్న సేవా పక్వాడా



**అమ్రాబాద్ మండలం మేజర్ న్యూస్ :** ఈరోజు అమ్రాబాద్ మండల కేంద్రంలో మొక్కలు నాటడం జరిగింది. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సేవా పక్వాడా జిల్లా కో కన్వీనర్ మండికారి బాలాజీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మండికారి బాలాజీ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో భారత్ ఎంతో అభివృద్ధి చెందుతున్నదని లోక నాయకుడు నరేంద్రమోదీ ఎంతో సమన్వయంతో ప్రపంచ దేశాలతో సన్నిహితంగా ఉండటమే కాకుండా దేశ అభివృద్ధికి అహరహము శ్రమిస్తున్నారని బాలాజీ అన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎంతగానో శ్రమిస్తు ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతున్నారని అన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బిజెవైఎం అసెంబ్లీ కన్వీనర్ బొడ్డుపల్లి శ్రీనివాసులు కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నోముల చంద్ర గౌడ్ వెలిజాల చంద్రయ్య అమ్రాబాద్ మండలం ప్రధాన కార్యదర్శులు గాదె అశోక్ జబ్బు కృష్ణ భోగరాజు శంకర్ గోలి శివ మహేష్ యాదవ్ జల్ల శివ నాగరాజు యాదవ్ నోముల శ్రీనివాస్ గౌడ్ కంచర్ల శివ కుమార్ గౌడ్ దాసరి అంజి వెంకన్న మొగిలి గణేష్ బచ్చయ్య నోముల శంకర్ గౌడ్ నల్లగంతుల రాఖి తదితరులు పాల్గొనడం జరిగింది.

## పర్వతాపూర్ మైసమ్మ ఆలయ చైర్మన్ గా జగన్మోహన్ రెడ్డి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎంతో ప్రసిద్ధి చెందిన పర్వతాపూర్ మైసమ్మ నవాబుపేట్ మండలం కాకర్ల పహాడ్ గ్రామ పరిధిలో చుట్టూ పచ్చటి అడవి మధ్యలో అమ్మవారి ఆలయం వారంలో రెండు రోజులు శని సోమవారాలు తప్ప మిగతా ఐదు రోజులు ముఖ్యంగా ఆది మంగళ శుక్రవారలు వేల సంఖ్యలో తండోపతండాలుగా భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి తరలి వస్తారు అలాంటి అమ్మవారి ఆలయ చైర్మన్ గా కాకర్ల పహాడ్ గ్రామానికి చెందిన తిప్పారెడ్డి జగన్మోహన్ రెడ్డి తోపాటు పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గ శాసనసభ్యులు మాఅభిమాన నాయకులు అనిరుద్ రెడ్డి,మాజీ టీపీసీసీ అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డిల ఆశీర్వాదంతో ఆలయ చైర్మన్ గా ఎన్నికైనందుకు వారిరువురికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నీరటి రామచంద్రయ్యకు ప్రధాన కార్యదర్శి శ్రీహరికి,డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డికి,నరసింహచారికి,కొండల్ కు నవాబుపేట్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు యువ నాయకులకు మహిళా నాయకులకు విద్యార్థి నాయకులకు కాంగ్రెస్ పార్టీ మండల శ్రేణులందరికీ ధన్యవాదాలని,రాబోయే కాలంలో మైసమ్మ వారి దీవెనలతో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అనుగ్రహంతో ఆలయ పాలకవర్గ సభ్యుల అధికారుల,అనధికారుల సహాయ సహకారాలతో ఆలయంకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని వసతులు కల్పించే విధంగా ఆలయం అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తానని చెప్పారు.కాగా చైర్మన్ గా జగన్మోహన్ రెడ్డి నియామకం పట్ల మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ ర్యాలీ నిర్వహణ




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ , పీ.జి అటానమస్ కళాశాలలో శుక్రవారం యువ పర్యాటక క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, నేడు ప్రపంచంలో చాలా దేశాలు పర్యాటక రంగంపై ఆధారపడి తమ దేశ ఆదాయాన్ని పెంచుకోవడం జరుగుతుందన్నారు. పర్యాటక రంగంపై వివిధ వర్గాలకు జీవనోపాధి లభిస్తుంది అలాగే ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయి మనదేశంలో వివిధ సముద్ర తీర రాష్ట్రాలు పర్యాటక రంగంపై ఆదాయాన్ని సమకూర్చుకొని అభివృద్ధి చెందుతున్నాయి మన రాష్ట్రంలో చాలా ప్రదేశాలు చారిత్రక ప్రాధాన్యం కలిగి పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి విద్యార్థులందరూ చారిత్రక పురావస్తు ప్రకృతి సోయాగాలతో కూడిన ప్రదేశాలను చూడటానికి ఇష్టపడతారు కాబట్టి విద్యార్థులందరూ పర్యాటక ప్రదేశాలపై అవగాహన కల్పించుకోవాల్సిందిగా తెలిపారు. కళాశాలలో అధ్యాపకులు విద్యార్థులతో 70 యువ పర్యావరణ క్లబ్బులను ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఈ క్లబ్బుల ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రాంతీయంగా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు మీ యొక్క ప్రాంతంలో ఉన్న చారిత్రక పురావస్తు మరియు ప్రకృతి ప్రదేశాలను గుర్తించి పరిశోధన జరిపి మీ క్లబ్బుల ద్వారా కళాశాల కోఆర్డినేటర్ కు తెలియజేయవలసిందిగా వివరించారు. ఈ కార్యక్రమంలో యువ పర్యాటక క్లబ్బు కన్వీనర్ ఎం మద్దిలేటి , కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మ అనురాధ, అమీనా ముంతాజ్, కిషోర్, ఉషా లక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



**కోయిలకొండ మేజర్ న్యూస్:** ప్రభుత్వం నుంచిమండలానికి మంజూరైన కళ్యాణ్ లక్ష్మీ చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి పంపిణీ చేశారు. కల్యాణ లక్ష్మి చెక్కుల ద్వారా మహిళలకు ఎంతో భరోసా కలుగుతుందన్నారు. మిగతా లబ్ధిదారులకు త్వరలోనే చెక్కులు రావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రూలర్ ఎమ్మార్వో సుందర్ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాసాగర్, మణికొండ గ్రామమాజీ సర్పంచ్ ఆంజనేయులు,మాజీ ఎంపిటిసి మాధవి సతీష్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ చంద్రశేఖర్, చంద్రయ్య రత్నాసాగర్. గోపాల్. వీరేష్. సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరణ



**దేవరకద్ర, మేజర్‌న్యూస్:** దేవరకద్ర మండల విద్యాధికారిగా బలరాం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుండి ప్రధానోపాధ్యాయులుగా తదుపరి మండల విద్యాశాఖ అధికారిగా రావడం అనేది ఆనందంగా ఉందన్నారు. సకాలం ప్రతి పని పూర్తి చేయడం నా లక్ష్యంగా భావిస్తున్నానని తెలిపారు. అనంతరం నూతన మండల విద్యాధికారి బలరాం, కౌకుంట్ల మండల విద్యాధికారి మంజులత కి ఘనంగా సాల్వతో సన్మానించిన ఎంపీడీవో శ్రీనివాసరావు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శ్రీనివాసరావు కౌకుంట్ల మండల విద్యాధికారి మంజులత మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## శిశుమందిర్ పాఠశాలకు ఫ్యాన్లు లైట్లల వితరణ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నవాబుపేట్ మండల కేంద్రంలో గల శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలకు మండల కేంద్రంలో నివాసముంటున్న పోమాల్ గ్రామానికి చెందిన కల్వ నరసింహులు వ్యాపారం నిర్వహిస్తున్నారు తన వంతు సహయంగా ఫ్యాన్లను లైట్లను ఉచితంగా పాఠశాలకు అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను సంపాదిస్తున్న దాంట్లో నా వంతు సహాయంగా మండలంలోని పలు గ్రామాలలో గుడులకు బడులకు నాకు తోచినంత సహాయం అందిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పెద్దలు పాల్గొని కల్వ నరసింహులును అభినందించారు.

## ధరణి ఉద్యోగులకు వేతనాలు వెంటనే ఇవ్వాలని మండల తహసిల్దార్లకు వినతి

**మద్దూరు మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో ధరణి ఉద్యోగులకు నెలసరి వేతనలు వెంటనే ఇవ్వాలని ఉమ్మడి మద్దూరు మండల తహసిల్దార్లకు శుక్రవారము వేరు వేరుగ మద్దూర్ తహసిల్దార్ మహేష్ కుమార్ గౌడ్ కి, ధరణి ఆపరేటర్ రాము ఇవ్వగా కొత్తపల్లి తహసిల్దారు అనిల్ కుమార్‌కి చంద్రకాంత్ వినతి పత్రం అందజేశారు, వారు మాట్లాడు తూ గత ఏడు నెలల నుండి వేతనాలు రావడం లేదని ధరణి రాష్ట్ర ఉద్యోగుల సంఘం ఆదేశాల మేరకు తసిల్దారులకు వినతి పత్రం అందజేశామన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మాకు వేతనాలు ఇచ్చి రెగ్యులర్ చేయాలని కోరారు.





## డివిజన్ స్థాయి క్రీడోత్సవాల టోర్నమెంట్, సెలక్షన్

### - ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** 68వ స్కూల్స్ అండ్ గేమ్స్ ఫెడరేషన్ డివిజన్ సాయి క్రెడిట్ ఉత్సవాల టోర్నమెంట్ మరియు సెలెక్షన్ కార్యక్రమం అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో శుక్రవారం ప్రారంభమయ్యాయి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరై ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ క్రీడలతోనే మానసిక సాగరకంగా ఉల్లాసంగా ఉంటారని, ప్రభుత్వం క్రీడాభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తూ విద్యార్థులను క్రీడారంగంలో మరింత ఉన్నతంగా రాణించడానికి అన్ని రకాల వసతులు సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. సాయినగర్ జెడ్పి ఉన్నత పాఠశాలకు అదనపు గదుల నిర్మాణం కొరకై 60 లక్షల రూపాయలు మంజూరు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గం లో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ కొరకై 60 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగిందని,, త్వరలోనే పనులు ప్రారంభించి నిరుద్యోగ యువతీ యువకులు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నటువంటి యువకులందరూ కూడా ఈ యొక్క అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ను ఉపయోగించుకొని విద్యార్థులు నిరుద్యోగులు అందరు కూడా సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. అచ్చంపేట నియోజకవర్గంలో ప్రతి మండలంలో కూడా రాజీవ్ గాంధీ మినీ స్టేడియాన్ని ఏర్పాటు చేయబోతున్నాం అని పైలెట్ ప్రాజెక్టుగా మూడు మండలాలను తీసుకోవడం జరిగిందని, త్వరలో అచ్చంపేట పట్టణంలో ఉన్నటువంటి ఎన్టీఆర్ స్టేడియంను రాజీవ్ గాంధీ స్టేడియం గా మారుస్తూ అన్ని రకాల వసతులతో ఏర్పాటు చేయడానికి త్వరలో ప్రణాళికలు రూపొందించి ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. నల్లమల ప్రాంతంలో ఉన్నటువంటి విద్యార్థులు విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని, వారిలో నైపుణ్యాలను వెలికి తీయడానికి ప్రభుత్వం తన వంతు సహాయంగా చేయడానికి ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తుందని, విద్యార్థులందరూ కూడా విద్య పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదువుకొని నియోజకవర్గ రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో మంచి పేరు ప్రతిష్టలు ర్యాంకులు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థి క్రీడాకారులు, విద్యార్థులు, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సకాలంలో తీసుకున్న రుణాలు చెల్లించి సంఘం అభివృద్ధికి కృషి చేయాలి

### - సింగిల్ విండో చైర్మన్ దోకుర్ నరేందర్ రెడ్డి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో. ఏర్పాటు చేసినటువంటి మాహాజన సభ సమావేశంలో సింగల్ విండో చైర్మన్ దోకుర్ నరేందర్ రెడ్డి.మాట్లాడుతూ. సంఘం యొ గాక్క పరిధిలో గల 26 గ్రామాలకు చెందిన 8870 మంది సభ్యులకు గాను 1047 మందికి చెల్లించిన స్వల్పకాలిక దీర్ఘకాలిక అప్పుల వివరాలు తెలియజేశారు. సంఘంలో దీర్ఘకాలిక రుణాలు చెల్లించని 19 మంది మొండి బకాయిదారులకు నోటీసులు ఇవ్వడం. జరిగిందన్నారు. రుణాలు తీసుకున్నా రైతులు సకాలంలో తిరిగి చెల్లించి సంఘం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కొంతమందికి రుణమాఫీ కాలేదని ఫిర్యాదులు వచ్చాయి. రుణ మాఫీ కాని వారికి కూడా త్వరలోనే రుణమాఫీ అవుతుందన్నారు. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో సంఘం కు నూతన బిల్డింగు, గోదాముకు అందరి సహకారంతో నిర్మించుకోవడం జరిగిందని అన్నారు. ఇప్పటివరకు సంస్థ లాభాల నుండి ఉందని తెలియజేశారు. సంస్థ ఇంకా అభివృద్ధి చెందేందుకు డైరెక్టర్లు, రైతులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఈఓ శ్రీనివాసులు,సంఘంకు సంబంధించిన డైరెక్టర్లు,రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : కమిషనర్ నూరూల్ నజీబ్



**అమరచింత,: మేజర్ న్యూస్:** మరచింత మున్సిపాలిటీలోని 10 వార్డులలో ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు కమిషనర్ నూరుల్ నజీబ్ కోరారు. శుక్రవారం అమరచింత మున్సిపాలిటీలోని ఎనిమిదవ వార్డులో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ సిబ్బంది పరిసరాలను పరిశుభ్రం చేశారు. మురుగు కాలువలలో ఉన్న చెత్తాచెదారం శుభ్రం చేశారు. డ్రై డే కార్యక్రమంలో భాగంగా ఐదవ వార్డులో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మురుగు కాలువలను పరిశీలించారు. వార్డులలోని ప్రజలందరూ నిల్వ నీటిని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వనీటీని అలాగే ఉంచుకున్నట్లయితే లార్వా ఉత్పత్తి అయ్యి దోమలు పుట్టు గుర్తుకొస్తావని దాని ద్వారా దోమల వల్ల ప్రజలు అనారోగ్య కారణాలకు గురవుతారని మెడికల్ ఆఫీసర్ రూప శ్రీ తెలిపారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈమె కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి కేశవులు, సూపర్వైజర్ సురేందర్ గౌడ్, ఆశ వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారిని సన్మానించిన బిఎస్పీ నాయకులు



**కృష్ణ మేజర్ న్యూస్ :** బిఎస్పీ మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో నూతనంగా మండల విద్యాధికా రిగా నిజాముద్దీన్ బాధ్యతలు చేపట్టడంతో శుక్రవారం మండల వనరుల కార్యాలయంలో ఎంఈఓను బిఎస్పీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బీఎస్పీ మండల అధ్యక్షులు ఎన్. మల్లికార్జున్ మాట్లాడుతూ మండలంలో జన్మించి, ఇక్కడ ప్రభుత్వ పాఠశాలలో చదివి, ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిలో బాగంగా కృష్ణ మండలానికి ఎంఈఓ గా నియమించండం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యాపరమైన సమస్యలు పరిష్కారించి మెరుగైన విద్యను అందించాలని కోరారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుండి ప్రధానోపాధ్యాయులుగా, తదుపరి మండల విద్యాశాఖ అధికారిగా రావడం అనేది ఆనందంగా ఉందని అన్నారు. ప్రతి పాఠశాలను సందర్శించి విద్యా ప్రమాణాలను నాణ్యతలను పరిశీలించి ప్రభుత్వ విద్యాశాఖ కార్యక్రమాలు పాఠశాలలో వంద శాతం అమలు అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యా పరంగా మండలాన్ని ప్రథమ స్థానంలో వచ్చేలా కృషి చేస్తానన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కర్క్ బస్వరాజు, బిఎస్పి ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, సహాయ కార్యదర్శి రవి, మండల కన్వీనర్ అనిల్, దేవేందర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంఈఓకు సన్మానం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల నూతన విద్యాధికారిగా నిజాముద్దీన్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుక్రవారం జ్ఞాన సంగమ హై స్కూల్ కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్ ఎంఈఓ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి శుభకాంక్షలు తెలిపారు. ఆనంతరం విద్యాభివృద్ధి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం తాయప్ప, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 29న జిల్లా హ్యాండ్ బాల్ జట్ల ఎంపిక

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** తెలంగాణ హ్యాండ్ బాల్ అసోషియేషన్ఆధ్వర్యంలో (టి హెచ్ ఏ) ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా హ్యాండ్ బాల్ సీనియర్ మహిళ, పురుషుల జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు హ్యాండ్ బాల్ అసోషియేషన్ మహాబూబ్ నగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, సయ్యద్ తకియోద్దిన్, పి.శంకర్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జడ్చర్ల మండలం మహాబూబ్ నగర్ జిల్లా జడ్పీ ఉన్నతపాఠశాల కోడుగల్ క్రీడామైదానంలో రేపు ఆదివారం ఎంపికలు నిర్వహిస్తారని, ఆసక్తి గల ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు చెందిన హ్యాండ్ బాల్ క్రీడాకారులు ఒరిజినల్ ఆధార్ కార్డు బర్త్ సర్టిఫికెట్ తో హాజరుకావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9948585065, 939892626ఫోన్ నంబర్లకు సంప్రదించగలరని తెలియజేశారు.

## దేవరకద్ర మండల నూతన తహసిల్దార్ కృష్ణయ్య ను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రానికి శుక్రవారం నాడు నూతన తహసిల్దారిగా కృష్ణయ్య బాధ్యతలు తీసుకున్న సందర్భంగా దేవరకద్ర మండల కాంగ్రెస్ నాయకులు. మండల అధ్యక్షులు అంజలి రెడ్డి. కోన రాజశేఖర్. వివిధ గ్రామాల సర్పంచులు .నాయకులు కలిసి వారిని శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు వారి వెంట. మండల కాంగ్రెస్ కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మా ఊరికి టీచర్స్ ను పంపించండి సార్లు



**ఐజ.మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మండల పరిధిలోని తొత్తినోని దొడ్డి గ్రామంలో నిన్న గ్రామస్తులు గ్రామ పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. మా గ్రామంలో ఓకే ఒక పాఠశాల ఉంది అందులో కేవలం ఇద్దరే ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. విద్యార్థులకు పాఠాలు చెప్పడానికి ఆరుగురు ఉపాధ్యాయులు అవసరం ఉండగా కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు పిల్లలకు సకాలంలో పాఠాలు పూర్తవ్వక పరీక్షల్లో ఉత్తీర్ణత కనబర్చలేకపోతున్నారు. ఉన్నతాధకారులు స్పందించి మా పాఠశాలకు ఉపాధ్యాయులను పంపించి మా పిల్లల భవిష్యత్ పునాది వేయండి సారో అని విద్యార్థుల తల్లితండ్రులు ధర్నాలో ఉన్నతాధకారులను వేడుకున్నారు.విద్య పరంగా అభివృద్ధి చేస్తామన్న పాలకులు అధికారులు ఆ దిశగా ప్రయత్నించడం లేదని స్కూల్కి తాళం వేసి ఆవేదన చెందారు వెంటనే టీచర్లను నియమించాలని ఉన్నత అధికారులను డిమాండ్ చేశారు.

## డిజిటల్ క్రాప్ సర్వే సమస్య పైన జిల్లా వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందించిన ఏఈఓలు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఏఈఓల యూనియన్ ఆధ్వర్యంలో త్వరలో చేపట్టే బోయే డిజిటల్ క్రాప్ సర్వే (డిసియస్) గురించి పక్క రాష్ట్రాలలో ప్రతి 1000 ఎకరాలకు ఒక అధికారి ని నియమించి సర్వే చేయిస్తే మన రాష్ట్రము లో మాత్రం 6000 నుండి 10000 వేల ఎకరాలకు ఒక ఏఈఓ ద్వారా ఈ సర్వే చేయించడం తీవ్ర అన్యాయం అని అన్నీ మండలాల ఏఈఓ లు అన్నారు ఇలా చేస్తే జిల్లాలో ఉన్న ఏఈఓ లకు పని ఒత్తిడి పెరుగుతుందని అన్ని ఎకరాలకు తిరగడానికి ఇబ్బంది అవుతుందని జిల్లా వ్యవసాయ అధికారి అయినటువంటి సక్రియ నాయక్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి సమస్య ను పరిష్కారం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారినీ ఏఈఓ లు కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఏఈఓలు సంఘం అధ్యక్షులు లోకరాజు మరియు ఏఈఓ లు అనిల్, రవీందర్, మణిప్రకాష్, జెన్నీఫర్, శిల్ప, హసీనా, రవి, భాస్కర్ లు తదితరులు ఉన్నారు.

## యాసిడ్ దాడికి గురైన కుటుంబానికి ఎమ్మెల్యే అండ



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** ఆసిడ్ దాడికి గురైన కుటుంబానికి మహబూబ్ నగర్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అండగా నిలిచారు. మహబూబ్ నగర్ పట్టణం లోని క్రిస్టియన్ పల్లి డబుల్ బెడ్రూం లో నివసిస్తున్న ఇందిర కేశవులు కుటుంబ వ్యక్తులు పైన బీహార్ కు చెందిన వ్యక్తి రెండు నెలల క్రితం ఆసిడ్ దాడి చేయడం తో కేశవులు కుటుంబంలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వారిని పిలిపించుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రూరల్ ఎస్సైని పిలిపించి, ఇలాంటి వ్యక్తుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. గాయపడ్డవారికి సర్జరీకి సహాకారం అందిస్తానని, మీరు ధైర్యంగా ఉండాలని కేశవులు కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అలాగే ఎమ్మెల్యే ఆదేశానుసారం శుక్రవారం కేశవులు కుటుంబానికి నిత్యావసర సరుకులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజు భాయ్, రమేష్, మహేష్, లింగమయ్య పాల్గొన్నారు.

## పాఠశాల కళాశాల విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ పైన అవగాహన సదస్సు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని కళాశాల పాఠశాల విద్యార్థులకు నేడు శుక్రవారం రోజు. ఎం.బి.డి.ఓ.కోర్.టీ స్వచ్ఛంద సంస్థ మహబూబ్నగర్ వారి ఆధ్వర్యంలో. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బ్రిలియంట్ స్కూల్ పాఠశాల అనుష కాన్వెంట్ స్కూల్ లతాధితర స్కూల్లో విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ పైన అవగాహన కార్యక్రమాలు చేపట్టారు ఈ కార్యక్రమంలో.ఎం.బి.డి.ఓ. స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ఈనెల 30నుండి ప్రతి సోమవారం ప్రజావాణి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రం లో గల మండల పరిషత్ కార్యాలయం నందు ఈనెల 30 నుండి ప్రతి సోమవారం ప్రజావాణి వినతులను స్వీకరించాలని మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేశారని కావున మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రతి సోమవారం ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుక జరిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం నాయక్,ఎంపీఓ బద్రూనాయక్ సూపరింటెండెంట్ గోవింద్ రెడ్డి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్కూల్ విద్యార్థులకు బ్యాడ్జి, టై,, బెల్టులు అందజేసిన చేసిన గద్దె తుకారాం



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామం లోని జిల్లా పరిషత్ పాఠశాలలో పెద్దగూడెం గ్రామ నివాసి అయిన గద్దె తుకారాం స్కూల్ పిల్లలకు బ్యాడ్జి, టై, బెల్టులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు %=% వరలక్ష్మి , స్కూలు ఉపాధ్యాయులు,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పద్మమ్మ, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్, తాజా మాజీ సర్పంచ్ నాగపురి కొండన్న, గ్రామ పెద్దలు లక్ష్మీకాంత్ రెడ్డి, గోకం వెంకటయ్య, రొయ్యల శివయ్య, ఇసాక్,బుచ్చయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, రాములు , శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అమరచింత తహసిల్దారుగా జి. రవికుమార్



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల తహసిల్దారుగా జి. రవికుమార్ శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. గతంలో పనిచేసిన తహసిల్దార్ బి. రమేష్ రెడ్డి వనపర్తి మండల కేంద్రానికి తహసీల్దారుగా బదిలీ అయ్యారు. అమరచింతకు కొత్తగా వచ్చిన రవికుమార్ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో డిప్యూటీ తహసిల్దారుగా పనిచేసినట్లు తెలిపారు. రైతుల భూ పరిష్కారాలను, ప్రజా సమస్యల పరిష్కరించుటలో కృషి చేస్తానని రవికుమార్ తెలిపారు.

## ప్రజల కోసం పనిచేసే శ్రామికుడు శంషాద్ ఇస్మాయిల్



**అలంపూర్ మేజర్ న్యూస్:** ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం శ్రామికుడిగా పనిచేసే యువ నాయకుడు కాంగ్రెస్ సీనియర్ మాజీ జెడ్పిటిసి శంషాద్ ఇస్మాయిల్ అని కాంగ్రెస్ మండల మైనార్టీ అధ్యక్షుడు షాలు అన్నారు. శుక్రవారం రోజు అలంపూర్ లోని శంషాద్ ఇస్మాయిల్ అన్నగారికి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ఆలంపూర్ అభివృద్ధికి కాంగ్రెస్ కార్యకర్తల కష్టాలను తన భుజస్కాంతాలపై వేసుకొని ముందుండి కార్యకర్తల కష్టాలను తీర్చే యువ నాయకుడు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రతి ఒక్కరు అందేలా శంషాద్ ఇస్మాయిల్ ముందు ఉండి నడిపిస్తున్న వ్యక్తి అని తెలిపారు. అభివృద్ధి అంటే ఇస్మాయిల్ అని ఇస్మాయిల్ అంటే అభివృద్ధిని అలంపూర్ మండలంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి పథకం పై ముందుకు దూసుకు వెళ్తూ అందరి మన్ననలు పొందుతున్న యువ నాయకుడిని జన్మదిన వేడుకలను జరుపుకోవడం కాంగ్రెస్ కార్యకర్తల సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ కు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు యస్.ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్ :** విద్యార్థులు చదువుకునే వయసులో డ్రగ్స్, గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, కళాశాలలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, అమ్మాయిలను వేధించడం, బెట్టింగ్ ఆడటం వంటి వాటికి దూరంగా ఉండాలని, కళాశాలలో ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. శుక్రవారం మక్తల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్, బాల్య వివాహాలు, ట్రాఫిక్ ఉల్లంఘనలు, డ్రగ్స్ గంజాయి మద్యం, కమ్యూనల్ గొడవలు తదితర విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటి పట్ల విద్యార్థులు అప్రమత్తతో ఉండి ఇరుగుపొరుగు వారిని అప్రమత్తం చేస్తూ ఉండాలని సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.యస్.ఐ శివశంకర్, హెడ్ కానిస్టేబుల్ బలరాం, కళాశాల ప్రిన్సిపాల్ లెక్చరర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దేలకు కృషి చేయాలి.



**వెల్దండ. మేజర్ న్యూస్ :** పాఠ్యాంశాలలోని అన్ని అంశాలను పిల్లలకు బోధించి తమ విద్యార్థులుగా తీర్చిదిచ్చేందుకు కృషి చేయాలని వెల్దండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎం ఏ ఎస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొట్ర పాఠశాల జిహెచ్ఎం ప్రేమ కుమారి. బొల్లంపల్లి జి హెచ్ ఎం శ్రీనివాస చారి, ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం లు లక్ష్మణ్, వెంకట్ రెడ్డి, రిసోర్స్ పర్సన్ శోభన్ బాబు, తదితర పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై ని సన్మానించిన ర్యాలంపాడు గ్రామస్తులు



**అలంపూర్ మేజర్ న్యూస్:** ఇటీవలే అలంపూర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వెంకటస్వామిని రేలంపాడు గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ రాము మరియు గ్రామస్తులు ఆయనను పోలీస్స్టేషన్లో ఘనంగా సన్మానించారు. అలంపూర్ మండలంలోని ఆయా గ్రామాలలో పోలీసులు ప్రజలతో స సంబంధాలు స్నేహపూర్వ భావంతో కలిసిమెలిసి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని వారు అలంపూర్ ఎస్సైని కోరారు. ఈ కార్యక్రమంలో ర్యాలంపాడు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

***బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ***

***– ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి***

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** బడుగు బలహీనవర్గాల స్ఫూర్తి ప్రదాత ప్రజాస్వామిక వాది మానవతావాది ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణం లోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజమైన త్యాగానికి ఆయన నిలువెత్తు నిదర్శనం కొండా లక్ష్మణ్ బాపూజీ అని,1952 లో జరిగిన ముల్కి ఉద్యమం లో ఆయన కీలకపాత్రను పోషించారని అన్నారు. 1969 లో మంత్రి పదవిని త్యాగం చేశారని, అనంతరం తెలంగాణ సిద్ధించే వరకు ఎలాంటి అధికారిక పదవులు తీసుకోనని ఆయన నిర్ణయించుకున్నారని , 99 సంవత్సరాల వయస్సులో సైతం తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసిన ఘనత వారిదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమం సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీతో తనకు గల అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. వారి జీవితం తెలంగాణ రాష్ట్రం కోసం అర్పించారని, ఏమిచ్చినా, వారి రుణం తీర్చుకోలేమని పవిత్రమైన, స్వార్థరహితమైన వారిఅసమాన పోరాట శైలి గొప్పదని అన్నారు. రాజకీయాల్లో మాకు స్ఫూర్తి నిచ్చిన కొంతమంది రాజకీయ నాయకులలో వీరు ముఖ్యులు అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనప కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా బిసి సంక్షేమ సంఘం అధికారి శ్రీమతి ఇందిర, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, , కౌన్సిలర్లు తిరుమల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

























**జడ్చర్ల మేజర్‌న్యూస్:** బీసీసేన ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని నిర్వహించారు. బీసీ జాగృతిసేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ హాజరై జడ్చర్ల పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా పనిచేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన నాయకులు బొల్లెమోని నిరంజన్, గౌడుగు నర్సిములు, సురభి విజయ్ కుమార్, గోనెల రాధాకృష్ణ, సురబి రఘు, వెంకటేష్,రాములు, చెన్నయ్య ,తదితరులు పాల్గొన్నారు.

**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో కేబిఎస్ బ్యాంకు దగ్గర (జ్యోతిబాపూలే సర్కిల్) ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వక్తలు బాపూజీ గురించి ఆయన గొప్ప సేవలు గురించి కొనియాడారు. కార్యక్రమంలో ఆయనతో ఉద్యమంలో పాలుపంచుకున్న అయిజ పిజికె వెంకటేశ్వరరావు తనకున్న అనుభవాలను పంచుకున్నారు. కుర్ని కుల సంఘ నాయకులు, ప్రజా సంఘ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఐజ అఖిలపక్ష కమిటీ నాయకులు, మీడియా మిత్రులు ఉన్నారు.

**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా ధర్మ సమాజ్ పార్టీ కార్యాలయంలో ఘనంగా కొండ లక్ష్మణ్ బాబుజి జయంతి ఉత్సవాలు జరిపిన ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు వీరపాగ రామకృష్ణ మాట్లాడుతూ మన తెలంగాణలోనీ మూడున్నర కోట్ల మంది అణగారిన వర్గాల ఆస్తి, ఆర్తి, చైతన్య దీప్తి, మన పేదల రాజ్యం తీసుకురావడానికి మహా ప్రేరణ కొండా లక్ష్మణ్ బాబుజి అని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నత్తి సుధాకర్, అశోక్ మహారాజ్, ఈశ్వర్, కురుమన్న, నాగరాజు, చిన్నరాములు, నరేష్, ఎల్లస్వామి, తరుణ్, శశి, వికాస్, శ్రీను, కిరణ్, రాముడు, రాము, లక్ష్మణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

***కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిద్దాం!!***

***అమరచింత పురపాలక చైర్పర్సన్ వి. మంగమ్మ.***

**అమరచింత, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ రాష్ట్ర సాధన తొలి,మలి దశ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ యొక్క 109 వ జయంతిని పురస్కరించుకొని అమరచింత మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్ పర్సన్ వి. మంగమ్మ, వైస్ చైర్మన్ జిఎస్ గోపి, కమిషనర్ నూరుల్ నజీబ్ లు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంగమ్మ మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం పోరాడిన కొండ లక్ష్మణ్ బాపూజీ మహా నాయకుడు అని కొనియాడారు. అలాగే తెలంగాణ రాష్ట్ర సాధన తొలి, మలి దశ ఉద్యమకారుడుయని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ దేశ సేవకు అంకితమై ప్రజా సేవలను అందించిన గొప్ప వ్యక్తియని కొనియాడారు.1915 సెప్టెంబర్ 27న ఆసిఫాబాద్ తాలూకా వాంకిడి గ్రామంలో చేనేత కుటుంబంలో జన్మించారని తెలిపారు.1952 లో ఎమ్మెల్యేగా విజయం సాధించి మంత్రి పదవిని చేపట్టి ప్రజాసేవలను అందించిన గొప్ప మేధావి అని కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించేందుకు అందరూ కృషి చేయాలని మంగమ్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పురపాలక మేనేజర్ యూసుఫ్, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** కొండా లక్ష్మణ్ బాపూజీ 109వజయంతి సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు బి.ఆర్.ఎస్ పార్టీ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్నికి పునాది ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు పి.రమేష్ గౌడ్,మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, నందిమల్ల.అశోక్,గంధం.పరంజ్యోతి, జాత్రు నాయక్, కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, కంచె.రవి,గులాం ఖాదర్ ఖాన్, నీల స్వామి, ప్రేమ్ నాథ్ రెడ్డి, ఎం.డి.గౌస్, మహేశ్వర్ రెడ్డి, జో హెబ్ హుస్సేన్, చిట్యాల రాము, సిరిగిరీ మన్నెం,%ూా.ఖ% .పాషా, అరీఫ్, యుగంధర్ రెడ్డి, సిరివాటి. శంకర్ మాజీ మార్కెట్ డైరెక్టర్ శ్రీను, మహేష్ చారి, తోట.శ్రీను నందిమల్ల అశోక్ జిల్లా మీడియా కన్వీనర్ దితరులు పాల్గొన్నారు.

***స్వరాష్ట్ర సాధనలో అలుపెరగని కృషి చేసిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ – రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి***

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** స్వాతంత్ర సమరయోధుడు, తొలి, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం కాలేజీ ఆఫ్ ఫార్మసీ – సెమినార్ హల్ లో బీసీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డా నూర్జహాన్, డా చంద్రకిరణ్,డా బషీర్ అహ్మద్,ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ డా కుమార స్వామి, బీసీ సెల్ డైరెక్టర్ – కన్వీనర్ డా ప్రవీణ, పరీక్షల నియంత్రణ అధికారి డా రాజ్ కుమార్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణులు డా విజయలక్ష్మి,డా శాంతి ప్రియ, వివిధ విభాగాల అధిపతులు డా శ్రీధర్ రెడ్డి, జంగం విశ్వనాథ్, డా రవీందర్ రెడ్డి ఒప్పంద అధ్యాపకుల సంఘం నాయకులు డా రవికుమార్, సురేష్, పీడీ శ్రీనివాసులు, నాన్ టీచింగ్ అధ్యక్షులు రామ్మోహన్, పర్వతాలు అధ్యాపకులు డా ఈశ్వర్, డా రవికాంత్, డా శిలాస్, జ్ఞానేశ్వర్, స్వాతి, రామ్మోహన్, డా మధు, నాగరాజు, డాచంద్రశేఖర్, డాసోమేశ్వరం, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలో పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలోప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ ఉద్యమ నిర్మాత పద్మశాలి పితామహుడు కీర్తిశేషులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతిని పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్, చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి శకుంతల ఆధ్వర్యంలో శుక్రవారం నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని పద్మశాలి కమ్యూనిటీ హాల్ లో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్, దాసుపత్రి శకుంతల, వనం పర్వతాలు, వనం గీత, గుర్రం హైమావతి, పులిజాల కల్యాణి, గంజి నిర్మల, కోట ప్రశాంతి, ఇమ్మడి రాజేశ్వరి, గుర్రం మల్లికార్జున్ , గంజి రమేష్, దాసు శ్రీనివాసులు, సాక వెంకట్, క్యామ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని తాహాసిల్దార్ కార్యాలయం ఎదుట బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు, అదేవిధంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఆయా శాఖల అధికారులు ఘనంగా నిర్వహించారు, స్వాతంత్ర సాధన కోసం, ప్రత్యేక తెలంగాణ కోసం ఆయన చేసిన పోరాటాలు, త్యాగాలను స్మరించుకున్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు పుర చైర్మన్ సత్యం, ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, గోపాల్, దుర్గాప్రసాద్, సదానందం గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, మేకల రాజేందర్, వెంకటేష్, సురేష్, ప్రమోద్, విజయ్ గౌడ్, మురళీ, రవి గౌడ్, బోడ నరసింహ, వివేకానంద, శ్రీను, బాబి దేవ్, భాస్కర్ గౌడ్, దామోదర్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, శివ సాగర్, నాని యాదవ్, మల్లేష్, తదితరులు ఉన్నారు.

***కొండా లక్ష్మణ్ బాపూజీ చూపించిన మార్గం స్ఫూర్తిదాయకం***

***– జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్***

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ మూడు తరాల ఉద్యమశీలిని ప్రదర్శిస్తూ, తెలంగాణ ప్రజల హక్కుల కోసం జీవితాంతం కృషి చేశారని, ఆయన చూపించిన మార్గం ఇప్పటికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి అవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమశీలి, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులు, డాక్టర్ గోపీనాథ్ రాథోడ్, డాక్టర్ మహేందర్, మహమ్మద్ రఫీ, లక్ష్మయ్య మరియు విద్యార్థి విద్యార్థినీలు, అధ్యాపకేతరులు తదితరులు పాల్గొన్నారు.

***అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిన, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండ లక్ష్మణ్ బాపూజీ***

***–జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్***

**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం రోజు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిన, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ తొలితరం ఉద్యమకారుడు, దేశ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని, అవే విలువలను జీవితాంతం పాటిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటాల్లో అన్ని దశల్లోనూ స్ఫూర్తిగా నిలిచిన, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం జీవితమంతా కృషి చేసినారని అన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ కి నివాళులు అర్పించిన వారిలో ఆర్ ఐ నరసింహ, డిపిఓ సూపర్డెంట్ శంకర్ లాల్, ఆర్ఎస్ఐ లు శివ శంకర్, రాములు, డిపిఓ, డిసియర్బీ సిబ్బంది, అర్మడు రిజర్వు పోలీసులు, తది తరులు పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణవాది, స్వాతంత్ర్య పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109 జయంతి వేడుకను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి ఉత్సవాలు జరిపారు. జిల్లాకలెక్టర్ కార్యాల యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుమోహన్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఖలీల్, కలెక్టరేట్ ఏవో జయసుధ, డిపిఆర్ఓ రషీద్, వసతి గృహాల వార్డెన్లు, కలెక్టరేట్లోని వివిధ సెక్షన్ల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ తాగునీరు వినియోగించుకోవడం సహాయకులు అందుబాటులో ఉండాలి

### - గ్రామం మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో అచ్చంపేట మండల పరిధిలో గల నడింపల్లి గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సరఫరా చేసే సహాయలకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుంది. భగీరథ ద్వారా సరఫరా అవుతున్న మంచినీటిని గ్రామాలకు ప్రజలందరికీ తాగునీరువినియోగించుకునేలా సహాయకులు అందుబాటులో ఉండి పనిచేయాలని,ప్రతీ గ్రామ పంచాయతీ నుండి ఒక వ్యక్తికి మండల స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. చేతి పంపుల మరమ్మతులు, పైపులైను లీకేజీలు అరికట్టడం, పంపుసెట్లు, ప్యానల్ బోర్డుల నిర్వహణ, నీటి నాణ్యత పరీక్షలపై అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. జిల్లా వ్యాప్తంగా మంచినీటి సరఫరాను మెరుగుపరుస్తూ, ఎక్కడ కూడా నీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ శాఖ అధికారులు గ్రామ మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు





**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని కాంప్లెక్స్ పరిధిలో ఉన్న కున్ని ప్రాథమిక పాఠశాలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్ శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం పలు రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. పాఠశాలలో 4 వ తరగతి విద్యార్థులచే పరిసరాల విజ్ఞానం పాఠ్యాంశాల నుంచి ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు అన్ని ప్రశ్నలకు సరిగ్గా సమాధానాలు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు అన్ని అంశాలపై కనీస పరిజ్ఞానాన్ని అందించాలన్నారు. విద్యార్థులు పాఠశాలకు ప్రతి రోజు హాజరయ్యే విధంగా హాజరు మెరుగు పరచాలని పేర్కొన్నారు. వర్క్ షీట్, పాఠ్యాంశాల అలైన్మెంట్ చేసి బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఒక పిరియడ్ తప్పకుండా గ్రంథాలయానికి కేటాయించి ప్రతి విద్యార్థిలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయుల విద్యాబోధన విధానాన్ని పరిశీలించారు. ముఖ్యంగా విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. శివరాజ్, ఉపాధ్యాయురాలు తహనీయత్ జహన్, అకాడమిక్ ఇన్ స్ట్రక్టర్ శరణబసవ, సుప్రజ,ప్రియాంక, భాగ్య పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**గండీడ్ మేజర్ న్యూస్:** మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం గండీడ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో 37 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులు అందజేశారు.అనంతరం గండీడ్, పెద్దవార్వాల్, చిన్న వార్వాల్ గ్రామాలలో మహిళలకు సబ్సిడీ గ్యాస్ (ప్రొసీడింగ్స్) ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాలను అన్నిటినీ అమలు చేసి తీరుతామని,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు, ఉచిత కరెంటు, మరియు రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేసి తీరుతామని అన్నారు.ప్రతి మహిళకు డ్వాక్రా గ్రూపులో సభ్యులుగా ఉన్న వారికి ఎలాంటి వడ్డీ లేకుండా ప్రతి గ్రూప్ కి 10 లక్షల రూపాయల రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.పాఠశాలల అభివృద్ధి కోసం అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా మహిళలకే పాఠశాలల అభివృద్ధి బాధ్యతలు అప్పజెప్పినట్లు తెలిపారు.ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతామని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగలక్ష్మి,ఎంపీడీ నరేందర్ రెడ్డి,పీసీసీ సభ్యులు నరసింహారావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హరిందర్ రావు,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న,ఎస్టి సెల్ అధ్యక్షులు కొట్య నాయక్,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టిక్యా నాయక్, నాయకులు చిన్నయ్య,ఆశి రెడ్డి,వెంకన్న గౌడ్,మోహన్ నాయక్,రవీందర్ రెడ్డి, పులిందర్ రెడ్డి,భగవంతు రెడ్డి,దస్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ వడ్డీతో గోల్డ్ లోన్స్ : పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రాథమిక వ్యవసాయ సహ కార సొసైటీలో తక్కువ వడ్డీతో గోల్డ్ లోన్స్ ఇవ్వ డం జరుగు తుందని పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పిఎసిఎస్ కార్యాలయంలో మహా జనసభ నిర్వహించారు, ఈ సందర్భంగా క్రాప్ లోన్స్, దీర్ఘకాలిక లోన్స్ గురించి చర్చించారు, అదేవిధంగా కొత్త క్రాప్ లోన్స్, దీర్ఘకాలిక లోన్స్ ఇవ్వడం గురించి తీర్మానించారు, ఈ సందర్భంగా చైర్మన్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ గోల్డ్ లోన్ తీసుకునే వారికి తులానికి 52 వేల రూపాయలు, 75 పైసలు చొప్పున వడ్డీతో గోల్డ్ లోన్ ఇవ్వడం జరుగుతుందన్నారు, కావలసినవారు పిఎసిఎస్ కల్వకుర్తి సొసైటీలో సంప్రదించాలని కోరారు, ఈ సమావేశంలో వైస్ చైర్మన్ శ్యాంసుందర్, డైరెక్టర్లు దేశం పుల్లారెడ్డి, రాములు, కృష్ణ గౌడ్, వెంకటయ్య, బన్నె శ్రీనివాసులు, శ్రీనివాసరావు, ఎండి సలీమా బేగం, సీఈఓ వెంకటరెడ్డి పిఎసిఎస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## డిఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాలు పరిశీలన

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కు చెందిన డి ఎస్సి -2008 అభ్యర్థుల ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలనను శుక్రవారం నిర్వహించారు. డీఈఓ ఎ. రవీందర్ వివరాలు తెలియజేస్తూ, 82 మంది అభ్యర్థుల ధృవపత్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పరిశీలన చేశామన్నారు. మిగిలిన అభ్యర్థుల ధృవపత్రాలను అక్టోబర్ 5వ తారీఖు వరకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పరిశీలిస్తామన్నారు. ప్రతిరోజు 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు పరిశీలన జరుగుతుంది. భ్యర్థులందరూ కూడా ఈ యొక్క అవకాశాన్ని ఉపయోగించు కోవలన్నారు.

## ప్రశస్త యాప్ పై అవగాహన



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాలలో ప్రాసస్త యాప్ పై అవగాహన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడుతూపాఠశాల స్థాయిలోనే విద్యార్థుల వైకల్యాన్ని గుర్తించి అవసరమైన చికిత్స అందించి వారు కూడా సాధారణ విద్యార్థుల వలె బోధన అభ్యసన ప్రక్రియలో చురుకుగా పాల్గొని జీవితంలో ముందుకు వెళ్లాలని ఎంఈఓ సూచించారు ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ఆప్ ను డౌన్లోడ్ చేసుకుని పాఠశాల యు డేస్ కోడ్ ఈమెయిల్ తో లాగిన్ అవ్వాలని తెలిపారు యాప్ ద్వారా ప్రతి ఒక్కరిని స్క్రీనింగ్ చేసి వైకల్యాన్ని గుర్తించాలని వివరించారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రమాకాంత్ ఆర్పీ శేఖర్ నరేష్ సి ఆర్ పి శేఖర్ తదితరులున్నారు.

## ఆలయాల ముందు స్వచ్ఛత ఈ సేవ




**అలంపూర్ మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలోని ప్రతిరోజు మున్సిపల్ సిబ్బంది స్వచ్ఛత ఈ సేవలో భాగంగా శుక్రవారం రోజు పాపని ఆశీస్సుల దేవాలయం దగ్గర ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా మున్సిపల్ సిబ్బందితో పలు కార్యక్రమాలు నిర్వహించి మున్సిపల్ పరిశుభ్రతలు భాగంగా స్వచ్ఛత ఈ సేవను నిర్వహించారు. అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛత ఈ సేవలో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో శుభ్రపరచడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు నితీష్ నరసింహ షేక్ష వెంకట్ రాములు ఆంజనేయులు శానిటేషన్ ఇన్స్పెక్టర్ మద్దిలేటి మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అడవుల పెంపకానికి వాసవి క్లబ్ ద్వారా సీడ్ బాల్స్ తయారీ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు కోటి సీడ్ బాల్స్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కల్వకుర్తి వాసవి క్లబ్ఆధ్వర్యంలో విద్యార్థులకు సీడ్ బాల్స్ ఆవశ్యకత తెలుపుతూ నో వాయిస్ స్కూల్ వారి సహకారంతో పదివేల సీడ్ బాల్స్ తయారు చేశారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ కల్వ హరికృష్ణ, రీజియన్ చైర్మన్ జూలూరి సత్యనారాయణ ,జోన్ చైర్మన్ కూన సంతోష్, వాసవి క్లబ్ ప్రెసిడెంటు చిదిరే శ్రీనివాసులు,జనరల్ సెక్రెటరీ కల్వ ఆంజనేయులు కోశాధికారి దుగ్గి అశోక్ స్కూల్ యాజమాన్యం బృంగి వివేకానంద,పావని దేవి స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757